నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 22 డిసెంబర్ 2023 FRIDAY, DECEMBER 22, 2023 | MEDAK | పేజీలు PAGES : 8



నర్సాపూర్‌లో క్రిస్మస్ దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ రమేశ్

6

## క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలి

**క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా** జరుపుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కోరారు. నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, శివ్వంపేట మండలం సీతారాం తండాల్లో ప్రభుత్వం తరపున క్రైస్తవులకు ఆమె దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో శాంతిని పెంపొందించి, అందరికీ ప్రేమను పంచేందుకు జన్మించిన పవిత్ర మూర్తి ఏసుక్రీస్తు జననం ఒక స్ఫూర్తిదాయకమని, అందరూ ఆయన చూపించిన మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. తెలంగాణ వచ్చాక ప్రతి ఒక్కరూ పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ సర్కారు దుస్తులు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. పాస్టర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నుంచి ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

- అన్ని పండుగలకు దుస్తులు అందజేస్తున్న ప్రభుత్వం
- అన్ని వర్గాలకు ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ సర్కార్
- ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- నర్సాపూర్, శివ్వంపేట మండలం సీతారాంతండాల్లో దుస్తులు అందజేత
- ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు

-నర్సాపూర్/శివ్వంపేట, డిసెంబర్ 21



# సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం

### అందరి దృష్టి పార్లమెంట్ ఎన్నికలపైనే

**ఎంపీ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి.** ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. వీటితో పాటు సిద్దిపేట జిల్లా పరిధిలో కరీంనగర్, భువనగిరి పార్లమెంట్ స్థానాలు విస్తరించి ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలను నియమించింది. బీఆర్‌ఎస్ పార్టీ ఇటీవల సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్‌లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాల్లో పార్టీ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాగా, ఫిబ్రవరిలో ఎంపీ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. బుధవారం ఎన్నికల కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించింది. కొత్తగా ఓటు హక్కు కల్పించేందుకు, మార్పులు చేర్పులకు ఈసీ అనుమతి ఇవ్వడంతో అధికార యంత్రాంగం ఆ పనిలో నిమగ్నమైంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో అత్యధిక అసెంబ్లీ స్థానాలను బీఆర్‌ఎస్ గెలుచుకుంది. దీంతో ఎంపీ ఎన్నికల్లో తన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

-సిద్దిపేట, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ఇప్పట్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు లేనట్టే..!
- ఫిబ్రవరిలో రానున్న ప్రత్యేకాధికారుల పాలన
- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మరోసారి ఓటరు జాబితాకు సవరణలు
- 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారికి ఓటరుగా నమోదుకు అవకాశం
- దరఖాస్తులు స్వీకరిస్తున్న బూత్ లెవల్ అధికారులు
- ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల
- ఎంపీ ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్లతో ఈసీ వీడియో కాన్ఫరెన్స్

సెంటర్ స్ప్రెడ్‌లో..



## ఉత్సాహంగా టెక్‌ఫెస్ట్

- పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన
- సంగారెడ్డి, జహీరాబాద్ పాలిటెక్నిక్ కళాశాలల్లో సృజన టెక్‌ఫెస్ట్ నిర్వహణ
- ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికితీసిన నూతన ఆవిష్కరణలు

6



జహీరాబాద్ మండలంలోని రంజోల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆవిష్కరణతో విద్యార్థులు



హుస్నాబాద్ : మాడల్‌స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

- విద్యార్థులకు ఇబ్బందులు రానీయొద్దు
- సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్
- హుస్నాబాద్ మోడల్ స్కూల్ తనిఖీ

8

## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్




కళాశాల ఆవరణలో పటాకులు కాల్చుతున్న విద్యార్థులు

- రాష్ట్రంలో రెండో కళాశాలగా గుర్తింపు
- కళాశాలలో మిన్నంటిన సంబురాలు

8